


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 72 | గురువారం 10 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 72 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 THURSDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ఇది కేవలం మా ఇల్లు కాదు... మా నిబద్ధతకు ప్రతీక: నారా లోకేశ్




అమరావతి: రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

## ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు..

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హెచ్చరిక



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుంది. మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలు ఏపీ ప్రభుత్వ తీరు పైన తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా ను పరామర్శించిన అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతుందని మండిపడ్డారు.వైసిపి క్యాడర్ ను నాశనం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఏపీ అధికారులు పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి వైసిపి నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ అన్ని గుర్తు పెట్టుకుంటామని మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కడపలో పరామర్శించిన ఆయన ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పైన విరుచుకుపడ్డారు. అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్న ఎవరిని ఎట్టి పరిస్థితులలోను వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.తీవ్రవాది తరహాలో అహ్మద్ బాషాను ముంబైకి వెళ్లి తీసుకువచ్చారని ఆయన మండిపడ్డారు. అహ్మద్ బాషాను అరెస్ట్ చేసిన తర్వాత టిడిపి నేతలు సంబరాలు చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. తప్పుడు కేసులు పెట్టి అహ్మద్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. టిడిపి నేతలు కడపలో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీ అవినాష్ రెడ్డి.కాగా, కడపలో మాజీ డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్ బాషా పై అవుట్ లుక్ నోటీసులు ఉన్న నేపథ్యంలో ఇటీవల ముంబై ఎయిర్పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కువైట్ కి వెళుతున్న క్రమంలో అతనిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. వినాయక నగర్ లోని ఒక స్థలం విషయంలో దాడి చేశారని కడప పోలీస్ స్టేషన్లో అతని పైన కేసు నమోదు కావడంతో కడప పోలీసులు అతనిని కడపకు తరలించారు.

## ఢిల్లీ ఏపీ భవన్ లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ



అమరావతి: ఢిల్లీలోని ఏపీ భవన్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉంచిన బియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ పేరుతో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆ దుకాణాన్ని సీజ్ చేశారు. ఏపీ భవన్ లో నెల రోజుల్లో ప్రభుత్వ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి అక్కడిక్కడే ప్రకటించారు. ఇకపై ఏపీ భవన్ లోని దుకాణం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంత్రి నాదెండ్లతో పాటు పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

## తిరుమల, శ్రీకాళహస్తి భక్తుల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తిరుపతి - కాట్పాడి లైన్ డబ్లింగ్ కు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తిరుపతి, శ్రీ కాళహస్తికి వచ్చే ప్రయాణీకులతో పాటుగా విద్య, వైద్య సంస్థలు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతానికి లబ్ది కలగనుంది.కేంద్రం మంత్రివర్గ భేటీలో తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నా యని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదే విధం గా ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. తాజాగా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరు తుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జిలు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందని వివరించారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డ యాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే సర్వే రిపోర్టులు పూర్తి కావటం..ఇక, ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర పడటంతో త్వరలోనే డబ్లింగ్ కు సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టే అవకాశం కనిపిస్తోంది.

## 20 సూత్రాల కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం




**మచిలీపట్నం** జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ శ్రీ లంకా దినకర్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో టిడ్కో,పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెంటు స్థలాలపై,గ్రామీణ ప్రాంతాల రోడ్లు,తాగునీరు తదితర సమస్యలపై పలు సూచనలు చేసిన రావి వెంకటేశ్వర రావు గారు.రావి వెంకటేశ్వర రావు సూచన మేరకు టిడ్కో నీటి అవసరాలకు తగిన స్థలాన్ని పరిశీలించాలని గుడివాడ మున్సిపల్ అధికారులను ఆదేశించిన లంకా దినకర్ గారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాలాజీ గారు,గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి గారు,%ఎబఋ% ఛైర్మన్ మట్టా ప్రసాద్ గారు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు: కొల్లు రవీంద్ర



అమరావతి: ఎక్సైజ్ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శి ంచారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్... లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కొత్త ఎక్సైజ్ పాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తిరుపతిలో పద్మావతి యూని వర్సిటీలో నిర్వహించిన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.డిస్టిలరీల దగ్గర నుంచి మద్యం షాపుల వరకు మొత్తం హస్తగతం చేసుకున్నారని రవీంద్ర మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యంతో లివర్, కిడ్నీ సమస్యలతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. డ్రా నిర్వహించి అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఈగిల్ టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు.

## రూటు మార్చిన వర్మ, అనూహ్య డిమాండ్

### చంద్రబాబు వాట్ నెక్స్ట్..!



అమరావతి: ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. పిఠాపురం కేంద్రంగా సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో ఎమ్మెల్సీగా నాగబాబు నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టీడీపీ నేత వర్మకు ఆహ్వానం లేదు. పలు సందర్భాల్లో టీడీపీ - జనసేన కేడర్ మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. పిఠాపురం పరిణామాల పైన రెండు పార్టీల అధినాయకత్వం స్పందించటం లేదు. ఈ సమయంలోనే వర్మ స్పందించారు. కీలక డిమాండ్ పార్టీ ముందు ఉంచారు. దీంతో, పిఠాపురం రాజకీయం ఆసక్తిని పెంచుతోంది.

**మారుతున్న లెక్కలు ని:** పిఠాపురంలో కొంత కాలంగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి సైతం ఇప్పటి వరకు దక్కలేదు. నాగబాబు జనసేన సభలో వర్మను ఉద్దేశించి చేసిన కామెంట్స్ రెండు పార్టీల మధ్య గ్యాప్ ను పెంచాయి. నాగబాబు పర్యటన వేళ వర్మ మద్దతు దారులు నిరసనలకు దిగారు. వర్మను ఆహ్వానించకుండా నాగబాబు కార్యక్రమాల్లో పాల్గొనటం పైన ఆందోళన వ్యక్తం చేసారు. నాగబాబు చేసిన వ్యాఖ్యల తరువాత పిఠాపురంలో రెండు పార్టీల కేడర్ మధ్య అంతర్గతంగా రచ్చ సాగుతున్నా.. రెండు పార్టీల నాయకత్వం ఎక్కడా స్పందించటం లేదు.

**ఇక నో ఛాన్స్ :** ఈ సమయంలో అసలు వర్మ రాజకీయ భవిష్యత్ పైన పలు రకాల చర్చలు సాగుతున్నాయి. వర్మ మాత్రం టీడీపీ నాయకత్వం పైన విధేయత చూపిస్తున్నారు. తొలి విడతలోనే ఎమ్మెల్సీ పదవి పైన హామీ దక్కినా అమలు కాలేదు. అసలు వర్మకు ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. పిఠాపురం నుంచి వర్మను ఎమ్మెల్సీ చేస్తే మరో పవర్ సెంటర్ అవుతుందనే చర్చ కూటమి నేతల్లో వినిపిస్తోంది. దీంతో, వర్మకు నామినేటెడ్ పదవి ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక, ఇప్పుడు తాజాగా వర్మ కీలక వ్యాఖ్యలు చేసారు. పవన్ పేరు ప్రస్తావన చేయకుండానే కూటమి అధి కారంలోకి రావటానికి కారణం ఎవరో తన మనసులో మాట బయట పెట్టారు.

**వర్మ తాజా కామెంట్స్ :** వర్మ తాజాగా కీలక వ్యాఖ్యలు చేసారు. టిడిపికి లోకేష్ నాయకత్వం అవసరం అని చెప్పుకొచ్చారు. టీడీపీకి 2047 ప్రణాళిక కావాలని వ్యాఖ్యానించారు. పార్టీ రథ సారథి గా లోకేష్ ను నియమించేలా చంద్రబాబు నిర్ణయం తీసుకోవాలని కోరారు. యువ గళం పాదయాత్ర వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. కూటమి అధికారంలోకి రావటానికి లోకేష్ కారణమని చెప్పటం ద్వారా జనసేన ప్రచారానికి చెక్ పెట్టేలా వర్మ వ్యూహాత్మకంగానే ఈ కామెంట్స్ చేసారనే చర్చ సాగుతోంది. ఇదే సమయంలో పార్టీలో తన ఫ్యూచర్ కోసం కొత్త ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కూటమి కొనసాగినంత కాలం పిఠాపురం నుంచి వర్మకు టీడీపీ సీటు దక్కే అవకాశం లేదు. పవన్ అక్కడే కొనసాగటం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో, పిఠాపురంలో వర్మ కేంద్రంగా సాగే రాజకీయం పైన కూటమి పార్టీల్లో ఆసక్తి నెలకొంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## ఆగ్రహ జ్వాలలు

%ఖ్ముషవఎశీశీనజుఝఙశ్రీఔ్ప్రఫ్‌రాూజూజూ౹వశ్రీవస్త్రతీఝఎ
%'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' పేరుతో ట్రంప్ చేస్తున్న విన్యాసాలు ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. అగ్రరాజ్యం సహా పలు దేశాల్లో ఆగ్రహ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. తన మిత్ర దేశాలు సహా ప్రపంచంలోని దాదాపు 60 దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించడం ప్రపంచ మార్కెట్లను కుదేలు చేసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే రూ.14.09 లక్షల కోట్లు ఆవిరై మన దేశ చరిత్రలో మరో 'బ్లాక్ మండే'గా నిలిచిపోయింది. అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లను ప్రకటించడం ద్వారా చైనా గట్టిగా ప్రతిఘటించడం, మిత్ర దేశాలు సహా చాలా దేశాలు అదే బాటలో వెళు ్ండటం ట్రంప్‌కు మింగుడుపడని వ్యవహారమే! సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారులను అవమానకరంగా సంకెళ్లు వేసి, సైనిక విమానంలో పంపినా నోరుమెదపని మోడీ సర్కార్‌%ఇటీవల 26 శాతానికి పైగా వడ్డించిన టారిఫ్‌ల పైనా అదే లొంగుబాటు వైఖరి ప్రదర్శించడం దారుణం. ట్రంప్ తాజా ఆదేశాలతో 6.4 శాతానికి పైగా భారత్ ఎగుమతులు దెబ్బతింటాయి. మన రాష్ట్రంలోని ఆక్వా రంగం కుదేలవుతోంది. దేశం నుంచి అమెరికాకు 2022-23లో ఎగుమతైన 5.6 బిలియన్ డాలర్ల రొయ్యల్లో మన రాష్ట్రం నుంచి వెళ్లినవే 2.4 బిలియన్ డాలర్ల విలువైనవి. దాదాపు 40 శాతం వాటా మన రాష్ట్రానిదే. ఈ పరిణామాలతో 5.75 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్న రైతులు ఆందోళనలో ఉన్నారు. గోడౌన్లలో షిప్పింగ్‌కు సిద్ధంగా ఉంచిన రొయ్యల పరిస్థితేమిటంటూ ట్రేడర్లు భయపడుతున్నారు. తాజా టారిఫ్‌లతో ఆక్వారంగంలో 20 శాతం ఎగుమతులు, ఐరన్ అండ్ స్టీల్‌లో 18 శాతం, జెమ్స్, జ్యూయలరీ 15 శాతం, ఎలక్ట్రానిక్స్ 12 శాతం పడిపోతాయని అంచనా. అమెరికాకు ఎగుమతులు సాఫీగా సాగేలా చేయాల్సిన బాధ్యత, కుదరకుంటే డిమాండ్ తగ్గకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలవడానికి ఆలంబన తెలుగుదేశం పార్టీ. రాష్ట్ర ప్రయోజనాల కోసం టారిఫ్ విషయంలో ట్రంప్ పోకడలను ప్రతిఘటించాలని కేంద్రంపైన, ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావడం ముఖ్యమంత్రి బాధ్యత. అధికార పంపిణీ కన్నా రాష్ట్ర ప్రయోజనం మిన్నగా భావించడం అవసరం.

మన దేశంలో దాదాపు 50 శాతం మంది ఇప్పటికీ ఆధారపడేది వ్యవసాయ రంగంపైనే. 'గ్రాండ్ ట్రేడ్ అగ్రిమెంట్' చేసుకోవడం ద్వారా తమ దేశం నుంచి వంటనూనెలు, పప్పు ధాన్యాలు, కోడిమాంసం, పాలు వంటి ఉత్పత్తులను భారత్‌లోకి అతి తక్కువ సుంకాలతో డంప్ చేసేందుకు అమెరికా ఆత్రంగా ఉంది. అ దేశంలోని బహుళ జాతి కంపెనీలను విచ్చల విడిగా అనుమతిస్తే ఆహార ధాన్యాల స్వయంసమృద్ధిని నాశనం చేసుకున్నట్టే. కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ యాపిల్ రైతులు ధర లేక కుదేలవుతున్నారు.

ట్రంప్ సొంత పార్టీ నేతలు, అనుకూల పెట్టుబడిదారులు సైతం ఆర్థిక అణు యుద్ధం అంటూ ఈ దుందుడుకు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రపంచ దేశాలను దోచుకుని, యుద్ధాలు చేసి బతుకుతున్న అమెరికా..అధిక టారిఫ్‌లు విధించడం విడ్డూరం. ఈ విపరీత పోకడలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నింటిపై తీవ్ర ప్రభావం చూపుతాయని పలు సంస్థలు ఇప్పటికే అంచనా వేశాయి. టారిఫ్‌లు ప్రకటించాక 6 లక్షల కోట్ల డాలర్లు, ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి 11 లక్షల కోట్ల డాలర్ల మేరకు స్టాక్ మార్కెట్లలో నష్టం వచ్చినా%తన వైద్యం ప్రభావం చూపడానికి సమయం పడుతుందంటూ అమెరికా అధ్యక్షుడు చెప్పుకోవడం సిగ్గుచేటు. తాజా నిర్ణయాల వల్ల అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో అమెరికన్లు ఇప్పటికే పోరుబాటపట్టారు. 2020 బ్లాక్ లైవ్స్ మేటర్ నిరసనల తరువాత అంత కంటే పెద్దఎత్తున 50 రాష్ట్రాల్లోని 1400 ప్రదేశాల్లో 150కి పైగా గ్రూపుల ఆధ్వర్యాన సాధారణ ప్రజానీకం కదం తొక్కారు. మెడికల్ ఎయిడ్, సామాజిక భద్రతా పథకాలకు నిధుల కోత, అవినీతి తదితర అంశాలపై గళమెత్తారు. వీరికి మద్దతుగా లండన్, ప్యారిస్, బెర్లిన్ తదితర నగరాల్లోనూ జనం నిరసనలు హోరెత్తించారు. ట్రంప్‌నకు టారిఫ్‌లు విధించేందుకు పరిమితులు విధించాలంటూ ట్రంప్ సొంత పార్టీకి చెందిన సెనెటర్ డెమొక్రట్లతో కలిసి అక్కడి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడం మంచిదే! ట్రంప్ సర్కార్ నిర్ణయాలను ప్రతిఘటిస్తేనే భారత దేశ ప్రయోజనాలు మొత్తం ప్రపంచ వాణిజ్య సరళిని కాపాడుకోవడం సాధ్యం!

# భీమవరం మండల రూరల్ గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



భీమవరంఏప్రియల్, 9 : భీమవరం రూరల్ మండల గ్రామాల్లో మంచినీటికి ఎద్ద డి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ భీమవరం రూరల్ మండల సమితి తరుపున విజ్ఞాపన పత్రం తహసిల్దార్ శ్రీ రాంబాబుకి ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం .సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ భీమవరం రూరల్ గ్రామాలలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సంవత్సరం మండుటెండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున మండల పరిధిలో గాని త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆక్వా రంగానికి గాని పశు వులు గాని నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోకు న్నట్లయితే అప్పటికప్పుడు మంచినీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితి రాకుండా ముందు నుంచే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా సమితి సభ్యులు తిరుమణి కామేశ్వరరావు, మల్లుల శ్రీనివాసరావు ,చాంద్ భాషా ఉన్నారు.

# చిన్నారుల నాట్యప్రదర్శన అదుర్స్










రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: స్థానిక భీమావారిపాలెం శ్రీ కోదండ రామాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా ఏప్రియల్ 6వ తేది నుండి 11 వ తెది వరకు “శ్రీ కోదండ రామాలయం కమిటి” వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా బుధవారం ఏర్పాటుచేసిన కూచిపూడి నాట్య కళాకారిణి కుమారి చొప్పకట్ల వైష్ణవి మరియు వారి శిష్యబృందంచే ఏర్పాటు చేయబడిన కూచిపూడి నాట్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. చిన్నారుల నాట్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. చిన్నారుల నాట్యప్రదర్శన చూపరులను ఆకట్టుకోవటమే కాకుండా ప్రేక్షకులలో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలుగజేశాయని తిలకించిన ప్రతిఒక్కరు వారి ఆనందాన్ని వ్యక్తపరచారు. ఇ0త మాంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న భీమావారిపాలెం శ్రీ కోదండ రామాలయం కమిటీకి అభినందనలు తెలిపారు. అదేవిదంగా గురువారం (ది.06-04-2025) సాయంత్రం 6.00 గంటలకు శ్రీ కోదండ రామాలయం వద్ద శ్రీరామ కోలాట భజన బృందం చే “కోలాటం ప్రదర్శన “ ఏర్పాటు చేయబడిందని కమిటీ అధ్యక్షులు లేళ్ళ నరేంద్ర నాథ్ తెలిపారు. గురువారం సాయంత్రం జరుగు “కోలాటం ప్రదర్శన “ తిలకించుటకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమమునకు హాజరు కావలసినదిగా “శ్రీ కోదండ రామాలయం కమిటి” వారు కోరారు.

# బాధిత మాజీ సైనిక కుటుంబానికి అండగా రాష్ట్ర కమిటీ పర్యటన విజయవంతం

## రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: అన్నమయ్య జిల్లా వాల్మీకి పురం మండలం, మోరువండ్ల పంచాయతీ పరిధిలోని పెద్దవంక పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చంద్రగిరి లక్ష్మన్న కుమారుడు వెంకటాద్రి కి చెందిన భూమి కబ్జా కి గురి కాగా, మనస్తాపంతో ఆత్మ హత్య చేసుకున్న సందర్భంగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు తో కలిసి బాధిత మాజీ సైనికుని కుటుంబాన్ని పరామర్శించి, వారికి జరిగిన అన్యాయం పై సుదీర్ఘంగా చర్చించి, కలెక్టర్ శ్రీ శ్రీధర్ , సబ్ కలెక్టర్ వేద స్వరూప్, మరియు మదనపల్లి డీఎస్పీ లతో సమావేశమై బాధిత మాజీ సైనికుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి అని వినతి పత్రాన్ని అందించారు. వినతి పత్రంలో వారి భూమి వారికే ఉంచాలి అని, కబ్జా కు గురి అయినంత భూమిని ప్రత్యేకంగా ఇంకో చోట ఇప్పించాలి అని, బాధిత కుటుంబానికి మెరుగైన ఆర్థిక సహాయం అందించాలి అని, ఇళ్ళ స్థలం ఇప్పించాలి అని మరియు ఉద్యమం చేస్తున్న మదనపల్లి అసోసియేషన్ మాజీ సైనికుల పై నమోదు చేసిన కేసులు ఎత్తి వేయాలి అని మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ కోరగా, కలెక్టర్, సబ్ కలెక్టర్ మరియు డీఎస్పీ లు సానుకూలంగా స్పందించటం సంతోష దాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. వాల్మీకి పురానికి చెందిన మాజీ సైనికుని కుటుంబ సభ్యుల కు అన్యాయం జరిగింది అని తెలిసిన వెంటనే స్పందించిన మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు గారికి మరియు వారి అసోసియేషన్ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందించారు. రాష్ట్ర నాయకులు మరియు మాజీ సైనికులు ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చి అండగా నిలబడటం మాకు ఎంతో సంతోషం అని, రాష్ట్ర కమిటీకి మరియు మద్దతు తెలియ జేసిన ప్రతి మాజీ సైనికుని కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేసిన వాల్మీకి పురానికి చెందిన బాధిత మాజీ సైనికుని కుటుంబ సభ్యులు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి విశ్వేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్, అనంతపురం, కడప, సత్య సాయి, చిత్తూరు, మదనపల్లి మరియు కర్నూలు జిల్లా ల మాజీ సైనికులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా విడుదల

-సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి లేఖ
-క్షతగాత్రులకు రెండున్నర లక్షలు విడుదల
-ఒక్కో బాధితకుటుంబానికి 15 లక్షలు మంజూరు
-సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: పసుమర్రు చిలకలూరిపేట మధ్య గత ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు (బస్సు) ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్షేషియా విడుదల చేసింది. బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకొని అండగా నిలవాలని పర్చూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి లేఖలు అందజేశారు. ఇటీవల చిన్నగంజాం పర్యటనలో ఈ అంశాన్ని ఎమ్మెల్యే ఏలూరి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధిత కుటుంబాల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరికి సీఎంఓ నుంచి వెల్లడించారు. గత ఏడాది మే నెలలో బస్సు ప్రమాదంలో చిన్నగంజాం మండలం నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు, లక్ష్మి, ఖ్యాతి (శ్రీసాయి), గొనసపూడికి చెందిన దావులూరి శ్రీనివాస్ మృతి చెందారు. మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున, క్షతగాత్రులకు రూ.2.50 లక్షలు చొప్పున విడుదల చేశారు. వారిలో ముప్పరాజు దుర్గా పూజ, ముప్పరాజు వెంకట సుబ్బారావు, దొప్పలపూడి భావన, దావులూరి అంజమ్మ లకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున , క్షతగాత్రులు బాడుగు సంజన, గడిపాటి తేజస్విని , దొప్పలపూడి భావన లకు ఒక్కరికి రెండున్నర లక్షలు చొప్పున నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచినందుకు సీఎం ఆ కుటుంబాల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీమంత చేసుకున్న మహిళలకు నిధులు మంజూరు చేసిన వేగేశన ఫౌండేషన్...



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడు తున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక సాయిరామ్ గార్డెన్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా స్థాయి పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం కోసం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించ డానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవాలు అయిన నాటినుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, ఎలాంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు గర్భం దాల్చిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితులు బీపీ షుగర్లు మరియు రక్తహీనతకు సంబంధించిన వ్యాధులను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలని ఆయన అధికారులకు చెప్పారు. శిశువు పుట్టిన మొదటి 360 రోజులు వారి శారీరక దృఢత్వం కోసం అవసరమైన పౌష్టికాహారం అందించాలని ఆయన చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన, బలవంతమైన ఆహారాన్ని అందించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అనాథ శిశువుల కోసం రైల్వే స్టేషన్లో బస్టాండ్ లో ఊయలలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన





చెప్పారు. జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళ సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న పిల్లలను తమ సొంత పిల్లలు వలే ప్రేమాను రాగాలతో చూడాలని ఆయన చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీమంత చేసుకున్న 20మంది మహిళలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా 5వేల రూపాయల వంతున లక్ష రూపాయలు నిధులను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ అనంతరాజు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హామీల అమలు పై అధికారులకు సూచనలిచ్చిన జిల్లా కలెక్టర్..



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: పర్చూరు నియోజకవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయుటకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదల సేవ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల అమలులో అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. పర్చూరు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ప్రతి మండలంలో ఒక అంబేద్కర్ భవన నిర్మాణానికి, సబ్ స్టేషన్ల



నిర్మాణానికి, గ్రావెల్ రోడ్ల ఏర్పాట్లకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చినగంజం మండలంలో కొత్త గొల్లపాలెం గ్రామంనకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో వ్యక్తిగత అవసరాలకు సంబంధించి పనులను ఆయా శాఖలకు తెలియజేయాలని, నిబంధనల మేరకు వాటిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా సామాజిక అవసరాలకు సంబంధించిన పనులను ఆయా శాఖలకు తెలియజేస్తూ వేరువేరుగా ఉత్తర్వులు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. ఆ గ్రామంలో పి4 కింద ఎన్నిక కాబడిన కుటుంబాల అవసరాలను మార్గదర్శలతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని పిడి డిఆర్డిఏ ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, పిడి డిఆర్డిఏ కె. శ్రీనివాసరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక, రామాపురం బీచ్ లను జూలై లోగా పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతాం

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: సూర్యలంక, రామాపురం బీచ్ లను జూలై నెలలోగా పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పర్యాటక శాఖ అధికారులు, కన్సల్టెంట్ లతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతం కానున్నదని కలెక్టర్ చెప్పారు. జులై నెల నాటికి బోటింగ్ షికార్ అమల్లోకి తెచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. పర్యావరణానికి ఎలాంటి హాని, కాలుష్యం లేని ప్రాంతంగా ఈ రెండు బీచ్ లు ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. ఇప్పటికే 20 మంది శాస్త్రవేత్తలు ఆ రెండు బీచ్ లలో పర్యటించి, అధ్యయనం చేశారని వివరించారు. పరిశుభ్రమైన ప్రాంతంగా బాపట్ల జిల్లాలోని ఆ రెండు బీచ్ లు ఉన్నాయన్నారు. రాజస్థాన్, గుజరాత్ లోని పర్యటక ప్రాంతాల మాదిరిగా తీర్చిదిద్దడానికి అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలో జీడి పప్పు ఉత్పత్తి అధికంగా ఉన్నందున విక్రయాలు, ఉత్పత్తి ప్రదర్శనలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. తాటి చెట్ల ఆధారంగా ఉత్పత్తులు పెంచేలా కల్లు గీత కార్మికులకు, బోటింగ్ షికారు జరిగేలా మత్స్యకారులకు కల్లరి శిక్షణ ఇవ్వాలన్నారు. చేనేత ఉత్పత్తుల పెంపు, ప్రదర్శనల కొరకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటా మన్నారు. వాడరేవు వద్ద రెవెన్యూ అసోసియేషన్ కు సంబంధించిన ఒక ఎకరా భూమిని ప్రైవేట్ భాగస్వా మ్యంతో అభివృద్ధి చేస్తామన్నారు. లేదా ఏజెన్సీలకు ఆ భూమిని లీజ్ ఇవ్వడానికి పరిశీలనలు జరుగుతునా న్నయన్నారు. పర్యాటకానికి ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేరలి కెనాల్ బోటింగ్ కు అనువైన ప్రాంత కాగా పర్యాటకల కొరకు సిద్ధం చేస్తున్నామన్నారు. బీచ్ ల వద్ద రిసార్ట్స్ నిర్వహణలపై రూపొందించిన నివేదికలపై ఆయన చర్చించారు. అత్యవసరమైన అభివృద్ధి కొరకు రూ.1.13కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, పర్యాటక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ లజ్వంతి నాయుడు, కన్సల్టెంట్ సాహితీ దివి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్లో శక్తి యాప్ ఉంటే పోలీస్ రక్షణ మీ వెంటే

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 09: భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసాగా శక్తి యాప్ లోని "సేఫ్ మై ట్రావెల్" సదుపాయం వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని కళాశాలలో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రైల్వేస్టేషన్ లలో, బస్టాండ్ లలో, ప్రధాన కూడళ్లలో ఇతర



ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు, విద్యార్థినిలకు శక్తి యాప్ ఆవశ్యకతను గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, యాప్ ను ఏవిధంగా మొబైల్ ఫోన్ లలో డౌన్లోడ్ చేసుకొని ఇన్స్టాల్ చేసుకోవాలో వివరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు విద్యార్థినులకు అత్యవసర సమయాలలో శక్తి యాప్ అండగా ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్ లో శక్తి యాప్ ఉంటే రక్షణగా పోలీసులు మీ వెంటే వున్నట్లేనని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఆపదలో చిక్కుకున్న మహిళలు, విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు. వారు వేగవంతంగా ఘటన స్థలానికి చేరుకొని మహిళలకు రక్షణ కల్పిస్తారని తెలిపారు. దీనిలో హ్యాండ్ షేక్ అనే సదుపాయం ఉంటుందన్నారు. ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసే పరిస్థితులలో లేనప్పుడు మొబైల్ ఫోన్ ను గట్టిగ షేక్ చేస్తే వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందుతుందన్నారు. తద్వారా నిమిషాల వ్యవధిలోనే పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు. యాప్ లోని సేఫ్ ట్రావెల్ అనే సదుపాయం ఉంటుందన్నారు. మహిళలు విద్యార్థినులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఆటోలలో, క్యాబ్ లేదా ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భంలో సేఫ్ ట్రావెల్ సదుపాయాన్ని ఎంపిక చేసుకొని బయలుదేరే ప్రాంతం, చేరుకోవాల్సిన గమ్యస్థానం, ప్రయాణంచేసే వాహనం నెంబర్ తదితర వివరాలు అందులో నమోదు చేయాలన్నారు. వాహనం వెళ్లే మార్గం కంట్రోల్ రూమ్ నుండి పరివేక్షించబ డుతుందన్నారు. వాహనం నిర్దేశిత మార్గంలో కాకుండా వేరే మార్గంలో వెళ్తుంటే కంట్రోల్ రూమ్ కు మెసేజ్ వెళుతుందన్నారు. వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి ఘటన స్థలానికి పంపడం జరుగుతుందన్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళకు రక్షణ కల్పించి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ లకు వెళ్లవలసిన అవసరం లేకుండా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గివ్ ఏ కంప్లైంట్ అనే సదుపాయం ఎంచుకొని జిల్లా, పోలీస్ స్టేషన్ ఎంపిక చేసుకొని ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొనాలన్నారు. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన ఫిర్యాదును అప్లోడ్ చేయాలన్నారు. ఆ ఫిర్యాదును పరిశీలించి పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారని తెలిపారు. మహిళలు ఏదైనా తెలియని ప్రదేశానికి లేదా కొత్త ప్రదేశానికి వెళ్లినట్లయితే యాప్ వినియోగించుకొని అక్కడ దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్లు, సురక్షితమైన ప్రదేశాల గురించి సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ ల వివరాలు అక్కడి పోలీస్




అధికారుల ఫోన్ నెంబర్లు, అత్యవసర నెంబర్లు ఈ యాప్ లో పొందుపరచబడి ఉన్నాయన్నారు. జిల్లాలోని మహిళలు విద్యార్థినిలు తమ మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

# సోషల్ మీడియాలో వెడ్డింగ్ కార్డ్ వైరల్.. ఆగిపోయిన పెళ్లి, అసలు ట్విస్ట్ ఏంటంటే!

అనంతపురం: ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెళ్లి పత్రిక సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం ఆగిపోయింది. శ్రీసత్యసాయి జిల్లాలో జరగాల్సిన ఈ పెళ్లిలో వరుడు ఇద్దరమ్మాయిల్ని వివాహం చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. అయితే విషయం తెలుసుకున్న అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి పెళ్లిని ఆపేశారు. బాలికల వయస్సు 16, 15 సంవత్సరాలు కావడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతో పెళ్లి ఆగిపోగా.. కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో వెడ్డింగ్ కార్డ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఒక పెళ్లి ఆగిపోయింది. అదేంటి కార్డ్ వైరల్ అయితే పెళ్లి ఆగిపోవడం అనుకుంటున్నారా.. అక్కడే చిన్న ట్విస్ట్ ఉంది. యువకుడు ఇద్దరమ్మాయిల్ని పెళ్లి చేసుకునేందుకు ఈ నెల 10న ముహూర్తం ఫిక్స్ చేశారు. ఆ ఇద్దరు అక్కాచెల్లెళ్లు.. అయితే ఆ అమ్మాయిలు ఇద్దరు మైనర్ బాలికలు కావడం.. పెళ్లి కార్డు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు వెంటనే స్పందించడంతో పాటుగా పోలీసులు కూడా రంగంలోకి దిగడంతో పెళ్లి ఆగిపోయింది.శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లకు చెందిన యువకుడు కర్ణాటకలోని బాగేపల్లికి చెందిన అక్కాచెల్లెళ్లను పెళ్లి చేసుకునేందుకు పెద్దల ముహూర్తం ఫిక్స్ చేశారు. గురువారం ఒకే ముహూర్తానికి పెళ్లి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో వెడ్డింగ్ కార్డ్ సోషల్ మీడియాలో వైరల్ కావడం.. ఇద్దరమ్మాయిలు మైనర్లు అని తెలియడంతో ఐసీడీఎస్ అధికారులు రంగంలోకి దిగారు.. వెంటనే విచారణ చేపట్టారు. పోలీసులు కూడా ఈ వ్యవహారంపై ఆరా తీశారు.అయితే అధికారులు, పోలీసుల విచారణలో అమ్మాయిల్లో ఒకరికి 16 ఏళ్లు, మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తేలింది. వెంటనే అధికారులు ఇరువైపుల



తల్లిదండ్రులను, బంధువులను, కల్యాణ మండపం నిర్వాహకుడిని స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. పోలీసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలా చట్టాన్ని ధిక్కరించి పెళ్లి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఇరువర్గాల వారు ఇద్దరితో కాకపోయినా.. ఒక్క అమ్మాయితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్న పిల్లలకు పెళ్లి చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. ఆ వెంటనే ఇరువర్గాలు ఈ పెళ్లిని ఆపేశారని చెబుతున్నారు. కానీ ఇరువర్గాలు పెళ్లి ఆపేందుకు నిరాకరించడంతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మీద సోషల్ మీడియాలో వెడ్డింగ్ కార్డ్ వైరల్ కావడంతో ఈ వివాహం ఆగిపోయంది. ఇద్దరమ్మాయిలు మైనర్లు కావడంతో పాటుగా ఇద్దర్ని ఒక యువకుడికి ఇచ్చి పెళ్లి చేసేందుకు సిద్ధం కావడంతో అధికారులు ఈ పెళ్లిని అడ్డుకున్నారు.

# అమరావతిలో రియల్ బూమ్..



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే పనుల్ని ప్రారంభించనున్నారు. అయితే ప్రభుత్వం రియల్ ఎస్టేట్ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు టాప్ రియల్ ఎస్టేట్ సంస్థలను ఆహ్వానించింది. బెంగళూరులోని సంస్థలతో చర్చలు జరిగాయి, త్వరలో చంద్రబాబు నాయుడు టాప్-10 సంస్థలతో సమావేశం కానున్నారు. అమరావతిలో భూముల ధరలు పెరగడంతో రియల్ ఎస్టేట్ బూమ్ ఊపందుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు.. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే పలు పరిశ్రమలు, కంపెనీలు, విద్యా సంస్థలు అమరావతివైపు చూస్తున్నాయి. ఈ క్రమంలో అమరావతిలో రియల్ ఎస్టేట్ బూమ్ కూడా పెరుగుతోంది.. ఈ క్రమంలో రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహించడానికి సీఆర్డీఏ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు దేశంలోని టాప్-10 రియల్ ఎస్టేట్ సంస్థలను అమరావతికి ఆహ్వానించాలని నిర్ణయించారు. సిలికాన్ సిటీ బెంగళూరులోని టాప్-5 రియల్ ఎస్టేట్ సంస్థలకు సీఆర్డీయే అధికారులు ఆహ్వానం పలికారు. మున్సిపల్ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు బెంగళూరులోని ఆ సంస్థలతో సమావేశమై అమరావతిలో పెట్టుబడులకు ఆహ్వానించారు. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తామని.. అవసరమైన భూములు ఇస్తామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టాప్-10 సంస్థలతో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమరావతి పరిధిలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించే అవకాశం ఉంది.అమరావతిలో పెద్ద భవనాలు, ఇళ్లు, షాపులు కార్యాలయాలు వంటివి నిర్మించాలని ఆ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్ని కోరారు. ఈ సంస్థలు లగ్జరీ అపార్ట్‌మెంట్లు, షాపుల స్థలాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ సంస్థలకు మంచి పేరు ఉంది. అన్ని రకాల నిర్మాణాలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు నిర్మించడంలో దిట్టగా ఉన్నాయి. రాజధాని అమరా వతిలో రూ.60 వేల కోట్లతో జ=ణూ,ాణజలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఈ పనుల్లో ప్రభుత్వ కార్యాల యాలు, అధికారులు, జడ్జిల ఇళ్లు, భవంతులు, రోడ్లు వంటివి ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే అమరావతికి ఒక రూపం వస్తుందని చెబుతున్నారు. అమరావతిని పెద్ద నగరంగా మార్చాలంటే ఇక్కడ మరిన్ని కార్యకలాపాలు పెరగాలి. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితేనే ఇతర రంగాల పనులు వేగంగా జరుగుతాయంటున్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహించాలని చూస్తోంది. దీని కోసం ఇండియాలోని టాప్-10 రియల్ ఎస్టేట్ కంపెనీలను రప్పించాలని భావిస్తోంది.అమరావతిలో రియల్ ఎస్టేట్ సంస్థలకు అవసరమైన భూములు ఇస్తామని.. 60:40 విధానంలో పెద్ద భవంతులు, ఇళ్లు, షాపులు, కార్యాలయాలు కట్టాలని కోరారు. అయితే బెంగళూరులోని టాప్-5 రియల్ ఎస్టేట్ సంస్థలు సీఆర్డీఏ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించాయని తెలుస్తోంది. అమరావతి నిర్మాణం జరుగుతున్న సమయంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు వెంటనే డిమాండ్ ఉంటుందా అని ఆ సంస్థలు అడినట్లు తెలుస్తోంది. అమరావతిని ప్రజా రాజధానిగా తీర్చిదిద్దటానికి అన్ని కార్యక్రమాలను చేపట్టామని.. అమరావతి చుట్టూ రియల్ బూమ్ కేంద్రీకృతమైందని తప్పకుండా ప్రాజెక్టులు విజయవంతమవుతాయని వారికి హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు తప్పకుండా సక్సెస్ అవుతాయని వివరించారు.అయితే ఆ రియల్ ఎస్టేట్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్టాంప్ డ్యూటీతో పాటుగా మరికొన్ని రాయితీలు కూడా అడిగినట్లు తెలుస్తో.

# అదిరిపోయే గుడ్‌న్యూస్.. మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్బీఐ.. లోన్లు తీసుకునేవారికి పండగే



అమరావతి : లోన్లు తీసుకునే వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్బీఐ ఇప్పుడు వరుసగా రెండో సారి కూడా కీలక రెపో రేట్లను తగ్గించింది. దీంతో లోన్లపై ఈఎంఐ తగ్గుతుంది లేదా లోన్ టెన్యూర్ తగ్గించుకోవచ్చు. కొత్తగా లోన్లు తీసుకునే వారికి తక్కువ వడ్డీ రేటుకే లోన్లు వస్తాయని చెప్పొచ్చు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ మరోసారి కీలక ప్రకటన చేసింది. కీలక రెపో రేట్లను వరుసగా రెండో సారి తగ్గించింది ఆర్బీఐ. దీంతో ఆర్థిక వ్యవస్థకు ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన కేంద్ర బ్యాంకు.. ఇప్పుడు కూడా అదే విధంగా మరో 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించినట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి చేరింది. సోమవారం నుంచి ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశం కాగా.. ఆ నిర్ణయాల్ని ఇవాళ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.మానిటరీ పాలసీ కమిటీ ఈ తగ్గింపును ఏకగ్రీవంగా ఆమోదించిందని సంజయ్ మల్హోత్రా తెలిపారు. స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మారాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ చర్యతో గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. అంటే బ్యాంకులు లోన్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తాయి. దీని వల్ల రుణగ్రహీతలకు ఊరట లభిస్తుంది. రెపో రేటు తగ్గడం వల్ల ఈ రుణాల ఈఎంఐలు తగ్గుతాయి. ఇది రుణగ్రహీతలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. లేదా రుణ కాల పరిమితి కూడా తగ్గించుకోవచ్చు. ఇదే సమయంలో.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉందని, ఇది డిపాజిటర్లకు నష్టం కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితులు.. పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని సంజయ్ మల్హోత్రా హెచ్చరించారు. దీని వల్ల ఆర్థిక వృద్ధి రేటు నెమ్మదించే అవకాశం ఉందన్నారు. అధిక సుంకాలు ఎగుమతులను దెబ్బతీస్తాయని, అయితే తయారీ రంగంలో పునరుద్ధరణ సంకేతాలు కనిపిస్తున్నాయని వివరించారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. త్రైమాసికాల వారీగా మొదటి, రెండవ త్రైమాసికాల్లో 6.5 శాతం, 6.7 శాతం, మూడవ, నాలుగవ త్రైమాసికాల్లో 6.6 శాతం, 6.3 శాతం ఉండవచ్చని తెలిపారు.ఒకవైపు ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడంతో 2025-26లో ద్రవ్యోల్బణం 4 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు ఆర్బీఐ గవర్నర్. త్రైమాసికాల వారీగా 3.6 శాతం, 3.9 శాతం, 3.8 శాతం, 4.4 శాతం ఉండవచ్చని వెల్లడించారు. గత డిసెంబర్‌లో సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు, ద్రవ్యోల్బణం 6.2 శాతం వద్ద ఉంది. ఇది ఆర్‌బీఐ లక్ష్యం (4 శాతరా 2%) కంటే ఎక్కువ. అయితే, ఇప్పుడు ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వచ్చినట్లు ఆర్‌బీఐ తెలిపింది. రబీ పంట, పారిశ్రామిక కార్యకలాపాలు, సేవల ఎగుమతులు 2025-26లో వృద్ధిని మరింత మెరుగుపరుస్తా యని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏప్రిల్ 4 నాటికి భారత్‌లో విదేశీ మారక నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ నిల్వలు రాబోయే 11 నెలల దిగుమతులను నిర్వహించడానికి సరిపోతాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు.

# మీ గ్రామంలో సింపుల్‌గా ఇలా చేయండి .. రూ.కోటి గెలుచుకోండి..

హైదరాబాద్: సౌర విద్యుత్తు వినియోగంలో ఆదర్శంగా నిలిచిన గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అయిదు వేల జనాభా కలిగిన గ్రామాలను జిల్లా స్థాయి కమిటీ ఎంపిక చేస్తుంది. ఆరు నెలల్లో అత్యధిక సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసిన గ్రామానికి పురస్కారం లభిస్తుంది.పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సౌర విద్యుత్తు వినియోగంలో ఆదర్శంగా నిలిచిన గ్రామాలను గుర్తించి.. వాటిని ప్రత్యేకంగా ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ లక్ష్యంతో.. ప్రతి ఇంటికి సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకురావడానికి గ్రామ పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచింది. సౌరశక్తి వినియోగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రతి జిల్లాలోని ఒక గ్రామానికి ఏకంగా ఒక కోటి రూపాయల భారీ నజరానాను ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం కోసం అర్హులైన గ్రామాలను ఎంపిక చేసే బాధ్యత జిల్లా స్థాయి కమిటీకి (డీఎల్‌సీ) అప్పగించబడింది. ఈ కమిటీ సుమారు అయిదు వేల జనాభా కలిగిన గ్రామాలను ప్రాథమికంగా ఎంపిక చేస్తోంది. రాబోయే ఆరు నెలల్లో ఈ ఎంపిక చేసిన గ్రామాల్లోని ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవాలి. నిర్ణీత సమయంలో అత్యధిక సంఖ్యలో ఇళ్లలో సౌర విద్యుత్తును వినియోగించిన గ్రామాలకు ఈ నగదు పురస్కారం అందజేయబడుతుంది.పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంతో పాటు.. అందుబాటులో ఉన్న సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ , పీఎం కుసుమ్ వంటి ప్రత్యేక పథకాల ద్వారా సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు భారీ రాయితీలను అందిస్తోంది. ఇప్పటికే గృహావసరాలకు విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరగడంతో.. చాలా మంది తమ ఇంటి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి



చూపుతున్నారు. ఈ నేపథ్యంలో.. సౌర విద్యుదుత్పత్తిని మరింత విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్రామాల మధ్య పోటీని ప్రోత్సహిస్తోంది.ఈ పోటీని పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కలెక్టర్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రెడ్కో అధికారి కన్వీనర్‌గా ఉంటారు. అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి , లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ జిల్లాలో సుమారు అయిదు వేల జనాభా కలిగిన గ్రామాలను ఎంపిక చేస్తుంది.కేంద్ర ప్రభుత్వం అందించే ఈ భారీ నజరానాను గెలుచుకోవడానికి ఎంపికైన గ్రామాలు తీవ్రంగా పోటీ పడనున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గంలోని 21 గ్రామాలను ప్రాథమికంగా ఎంపిక చేశారు. మిగిలిన జిల్లాల్లో కూడా త్వరలో ఎంపిక ప్రక్రియ పూర్తి కానుంది. రాబోయే ఆరు నెలల్లో ఎంపిక చేసిన గ్రామాల్లోని ఇళ్ల పైకప్పులపై అత్యధిక సంఖ్యలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకుని.. ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేసిన గ్రామాలను జిల్లా స్థాయి కమిటీ 'మోడల్ సోలార్ విలేజ్'గా గుర్తించి.. ఆ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందించే ఈ కోటి రూపాయల నిధులను ఆ గ్రామంలోని ప్రభుత్వ భవనాల పైకప్పులపై సౌర ఫలకలను ఏర్పాటు చేయడానికి మాత్రమే ఉపయోగించాలి. ఈ ప్రోత్సాహక నిధులను సౌర విద్యుత్తు అభివృద్ధి తప్ప ఇతర అభివృద్ధి పనుల కోసం వినియోగించడానికి అనుమతి లేదు.ఎంపిక చేసిన గ్రామాల్లో సౌర విద్యుత్తు ప్రాముఖ్యత.. దాని వినియోగంపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. సౌర విద్యుత్తు ప్యానెళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం భారీ రాయితీలు అందిస్తోంది. 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్‌కు రూ. 60 వేలు మరియు 3 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్‌కు రూ. 78 వేల వరకు రాయితీ లభిస్తుంది. అంతేకాకుండా.. పీఎం సూర్యఘర్ , పీఎం కుసుమ్ పథకాల ద్వారా సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు కోసం రుణాలు పొందేలా ప్రజలను ప్రోత్సహిస్తారు. స్వయం సహాయక సంఘాల సహకారంతో ప్రజల్లో ఈ విషయంపై మరింత చైతన్యం కల్పిస్తారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే అయిదు వేల జనాభా కలిగిన గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సంబంధిత శాఖల అధికారుల సహకారంతో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ అజయ్ తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సోలార్ ఫలకల ఏర్పాటు కోసం ఆసక్తిగల ఏజెన్సీలు దరఖాస్తు చేసుకోవాలని.. రెడ్కో ద్వారా అనుమతి పొందిన సంస్థల నుండి మాత్రమే నాణ్యమైన ప్యానెళ్లను తీసుకోవాలని ఆయన సూచించారు.

# జగన్ సెక్యూరిటీపై రాజుకున్న రచ్చ.. హెలికాప్టర్ విండ్ షీల్డ్ డ్యామేజ్.. ఎస్పీ ఏమన్నారంటే..

అమరావతి : వైసీపీ అధినేత జగన్ రాప్తాడు టూర్ రాజకీయ దుమారం రేపుతోంది. హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ సీఎం జగన్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. జనం తాకిడితో హెలికాప్టర్ విండ్ షీల్డ్ డ్యామేజ్ అవడంతో జగన్ రోడ్డు మార్గంలో బెంగళూరు వెళ్లారు. దీంతో రచ్చ రాజుకుంది. ఇది భద్రతా వైఫల్యమని, జగన్ పర్యటనకు పోలీసులు సరైన సెక్యూరిటీ కల్పించలేదంటూ వైసీపీ నేతలు విరుచుకుపడ్డారు. వైసీపీ వాదనకు టీడీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువ భద్రత కల్పించామని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.కాగా.. వైసీపీ వ్యాఖ్యలపై స్పందించిన సత్యసాయి జిల్లా %ూ% రత్న జగన్ టూర్‌కు భారీ భద్రత కల్పించామన్నారు.. మాజీ సీఎమ్‌ను వీవీఐపీగా ట్రీట్ చేసి బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. పోలీస్ యూనిఫాం తాము కష్టపడి సాధించామని.. తాము తప్పు చేస్తే రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవచ్చన్నారు. మేం ఎవరికీ అనుకూలంగా పని చేయలేదంటూ ఎస్పీ రత్న పేర్కొన్నారు.ఇక గతంలో కూడా జగన్ భద్రత విషయంలో వివాదాలు రాజుకున్నాయి. కొద్ది నెలల క్రితం.. గుంటూరులోని మిర్చియార్డుకు జగన్ వెళ్లారు గిట్టుబాటు రేటు లేక మిర్చి రైతులు ఆందోళన చెందుతుంటే, వాళ్లకు సంఘీభావం ప్రకటించడానికి మాజీ సీఎం వెళ్లారు. ఆ సందర్భంగా జగన్‌కు



పోలీసులు సరైన భద్రత కల్పించలేదని, కాన్వాయ్‌లో డొక్కు వాహనాలను ఏర్పాటుచేశారని వైసీపీ నేతలు విమర్శించారు. ఇక అంతకుముందు తాడేపల్లిలోని జగన్ నివాసం దగ్గర అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఉండే గార్డెన్‌లో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమ త్తమైన సిబ్బంది మంటలను ఆర్పేశారు. వైఎస్సార్‌సీపీ మాత్రం భద్రతాలోపం కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని అప్పట్లో ఆరోపించింది. ఆ తర్వాత జగన్‌కు పటిష్టమైన భద్రత కల్పించాలంటూ ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం ఇచ్చారు. లేటెస్టుగా రాప్తాడు రచ్చతో జగన్ సెక్యూరిటీ టాపిక్.. ఏపీలో మరోసారి కాక రేపుతోంది.

# తిరుపతి వెళ్లే భక్తులకు కేంద్రం ఊహించని వరం - ఇక నుంచి..!



అమరావతి : తిరుపతి వెళ్లే భక్తులకు కేంద్రం తీసుకున్న నిర్ణయం వరంగా మారనుంది. దేశ వ్యాప్తంగా నిత్యం తిరుమల శ్రీవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తూ ఉంటారు. తిరుపతికి పలు ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో రైళ్లు నడుస్తున్నాయి. తాజాగా తిరుపతి ఏయిర్ పోర్టు నుంచి భక్తుల డిమాండ్ మేరకు విమానాలు ప్రారంభించారు. ఇక, ఇప్పుడు తిరుపతికి వచ్చే భక్తుల కోసం ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రైల్వే స్టేషన్ సిద్దం అవుతోంది. రాకపోకలు మరింత సులువగా సాగించేలా నిర్ణయం అమలు అవుతోంది.

**ప్రపంచ స్థాయిలో** : తిరుపతికి వచ్చే భక్తులకు ఇక ప్రపంచ స్థాయి రైల్వే సదుపాయాలు అందుబాటులోకి రాను న్నాయి. నిత్యం లక్షన్నర మందికి పైగా భక్తులుమరింత సులభంగా.. అత్యంత సౌకర్యవంతంగా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుంది. దాదాపు 300 కోట్ల రూపాయల వ్యయంతో తిరుపతి రైల్వే స్టేషన్ దక్షిణ భాగంలో ఒక కొత్త ప్రవేశ ద్వారం, భవన నిర్మాణం ప్రారంభం కాగా.. ఉత్తరం వైపు మరికొన్ని అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దక్షిణ వైపు చేపట్టిన నూతన భవన నిర్మాణం దాదాపు 70 శాతం పూర్తయింది. రాబోయే మే లేదా జూన్ నెల నాటికి ఈ భవనాన్ని ప్రయాణికుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని తాజాగా అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

**అధునాతన సౌకర్యాలు** : తిరుపతిలో సౌత్ సైట్ స్టేషన్ బిల్డింగ్ తోపాటు జీ ప్లస్ త్రీ భవనంలో ఎయిర్ కాన్ కోర్సెస్, ఇతర ఇంజనీరింగ్ పనులను పరిశీలించగా రైల్వే అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రైల్వే స్టేషన్ సౌత్ సైడ్‌లో 10,800 స్క్వేర్ మీటర్ల ఫ్లోర్ ఏరియా తో జీ ప్లస్ త్రీ బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయ్యింది. బేస్మెంట్ పార్కింగ్ ఏరియా కాగా గ్రౌండ్ ఫ్లోర్ లో టికెట్ కౌంటర్స్, వెయిటింగ్ లాంజ్, డిపార్చర్ అరైవల్ కాన్ కోర్స్ రానున్నాయి. బేస్మెంట్ లో 200 ఫోర్ వీలర్స్, 300 కు పైగా టూ వీలర్స్ కు పార్కింగ్ సౌకర్యం ఉండగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణాలు జరగనున్నాయి. దక్షిణం వైపు నిర్మిస్తున్న ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో మూడు అంతస్తులను కలిగి ఉంటుంది.

**లక్షన్నార మంది ప్రయాణీకులు** : ఇప్పటిదాకా రూ.143.68 కోట్లు ఖర్చు చేసి దాదాపు 56 శాతం పనులు పూర్తి చేసిన కాంట్రాక్ట్ సంస్థ సౌత్ సైడ్ స్టేషన్ బిల్డింగ్ లో సెకండ్ ఫ్లోర్ లో కామన్ వెయిటింగ్ హాల్ ఏరియా, ఫిమేల్ వెయిటింగ్, ఏరియా ఫుడ్ కోర్ట్స్, టాయిలెట్స్, క్లాక్ రూమ్ నిర్మాణ పనులను చేపట్టింది. థర్డ్ ఫ్లోర్ లో రన్నింగ్ రూమ్, టిటీఈలకు రెస్ట్ రూములు, రైల్వే ఆఫీసులతోపాటు 8 లిఫ్టులు, 2 ఎస్కలే టర్లను నిర్మిస్తోంది. ఎంపీ గురుమూర్తి ఈ పనులను పర్యవేక్షించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో టికెట్ కౌంటర్లు, విశ్రాంతి గదులు ఉంటాయి. ప్రస్తుతం 90 రైళ్ల రాకపోకలు, దాదాపు 90 వేల మంది యాత్రికులకు సేవలందిస్తున్న తిరుపతి రైల్వే స్టేషన్ మోడ్రైజేషన్ తో రోజూ 1.50 లక్షల మంది ప్రయాణికుల అవసరాలను తీర్చనుంది.

**కాన్ కోర్స్ నిర్మాణం** : విమానాశ్రయం తరహాలో నిర్మిస్తున్న కాన్‌కోర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇది స్టేషన్ దక్ షిణం, ఉత్తరం వైపు భవనాలను కలుపుతూ ఉంటుంది. ఈ కాన్‌కోర్స్ కింద ఆరు ప్లాట్‌ఫాంలు ఉంటాయి. ప్రయాణికులు పైనుంచి తమకు కావలసిన ప్లాట్‌ఫాంకు చేరుకోవడానికి ప్రతి ప్లాట్ ఫాంకు ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెట్లు ఏర్పాటు చేస్తున్నారు. రైలు వచ్చే వరకు ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఈ కాన్‌కోర్స్‌పై అందుబాటులో ఉంటాయి. ఈ ఆధునికీకరణతో తిరుపతి రైల్వే స్టేషన్ ఒక కొత్త రూపును సంతరించుకోనుంది. ఇది ప్రయాణికులకు మరింత ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించనుంది.

# అమల్లోకి వచ్చిన వక్ఫ్ చట్టం.. సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే..!




న్యూఢిల్లీ : భారత పార్లమెంటు వక్ఫ్ (సవరణ) చట్టం, 2025ను ఆమోదించింది. ఈ చట్టం 1995 నాటి వక్ఫ్ చట్టానికి సవరణలు చేస్తుంది. లోక్‌సభ ఏప్రిల్ 3, 2025న మరియు రాజ్యసభ ఏప్రిల్ 4, 2025న ఈ బిల్లును ఆమోదించాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5, 2025న ఈ చట్టానికి ఆమోదం తెలిపారు.ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో మెరుగైన పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమర్థతను తీసుకురావడం.

కొత్త చట్టంలోని ముఖ్యమైన అంశాలు: చట్టం పేరు మార్పు: వక్ఫ్ చట్టం, 1995 పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్, 2025 గా మార్చారు.

**వక్ఫ్ ఏర్పాటు**: 'వాడుక ద్వారా వక్ఫ్' అనే నిబంధనను తొలగించారు. ఇకపై వక్ఫ్‌ను కేవలం ప్రకటన లేదా ఎండోమెంట్ ద్వారా మాత్రమే ఏర్పాటు చేయాలి.భూమిని దానం చేసే వ్యక్తి కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాం మతాన్ని ఆచరిస్తూ ఉండాలి మరియు ఆ ఆస్తికి చట్టబద్ధమైన యజమాని అయి ఉండాలి.వక్ఫ్-అలాల్-ఔలాద్ (కుటుంబ వక్ఫ్) వారసుల, ముఖ్యంగా మహిళా వారసుల యొక్క వారసత్వ హక్కులను నిరాకరించకూడదు.

వక్ఫ్ బోర్డుల కూర్పు: వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులను తప్పనిసరిగా చేర్చాలి. బోర్డులో కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులు ఉండాలి.షియా, సున్నీ మరియు ఇతర వెనుకబడిన ముస్లిం వర్గాల నుండి కూడా ప్రతినిధులు ఉండాలి.రాష్ట్రంలో బోహ్రా మరియు అఘాఖాని వక్ఫ్‌లు ఉంటే, వారి నుండి కూడా ఒక్కొక్క సభ్యుడు ఉండాలి.బోర్డులో ఇద్దరు ముస్లిం మహిళా సభ్యులు తప్పనిసరిగా ఉండాలి.

**కేంద్ర వక్ఫ్ మండలి**:మండలిలో కూడా ముస్లిమేతర సభ్యులను చేర్చడానికి నిబంధనలు మార్చారు. వక్ఫ్ ఆస్తుల సర్వే కోసం కలెక్టర్‌కు లేదా డిప్యూటీ కలెక్టర్ స్థాయికి తగ్గని అధికారికి బాధ్యతలు అప్పగిస్తారు. వక్ఫ్ ఆస్తుల నమోదు కోసం ఒక కేంద్రీకృత పోర్టల్ మరియు డేటాబేస్ ఏర్పాటు చేస్తారు. వక్ఫ్ బోర్డుల మరియు వక్ఫ్ ఆస్తుల యొక్క ఆడిట్‌ను కాగ్ లేదా ప్రభుత్వం నియమించిన అధికారి ద్వారా నిర్వహించడానికి చట్టంలో మార్పులు చేశారు. ట్రిబ్యునల్స్‌లో ఒక జిల్లా కోర్టు న్యాయమూర్తి (ఛైర్‌పర్సన్) మరియు రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి స్థాయికి చెందిన అధికారి సభ్యులుగా ఉంటారు. ఇంతకుముందు ట్రిబ్యునల్‌లో ముస్లిం లా నిపుణులు కూడా ఉండేవారు, ఆ నిబంధనను తొలగించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై హైకోర్టుకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించారు.వక్ఫ్ ఆస్తులకు సంబంధించి పరిమితుల చట్టం, 1963 వర్తిస్తుంది. ఈ చట్టం ద్వారా 1923 నాటి ముస్సల్మాన్ వక్ఫ్ చట్టాన్ని రద్దు చేశారు.

**వివాదాలు మరియు సవాళ్లు**: ఈ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ, దీని రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. కొత్తగా అమలులోకి వచ్చిన చట్టం యొక్క చెల్లుబాటును సవాలు చేస్తూ రాజకీయ నాయకులు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మరియు జమియత్ ఉలామా-ఇ-హింద్ సహా 10 కి పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలు చేయబడ్డాయి.ఈ చట్టం మైనారిటీల హక్కులను ఉల్లంఘిస్తుందని పిటిషనర్లు వాదిస్తున్నారు. సుప్రీంకోర్టు ఈ పిటిషన్లపై ఏప్రిల్ 16, 2025న విచారణ జరపనుంది.మొత్తానికి, వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. అయితే, దీని అమలు మరియు ప్రభావం భవిష్యత్తులో చూడాల్సి ఉంది.

# పిఠాపురం నుంచి వర్మ ఔట్ - తాజా ఆఫర్, అక్కడే ట్విస్ట్..!

అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలో ఇప్పుడు కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో నాగబాబు ఎంట్రీ తో లెక్కలు మారుతున్నాయి. అక్కడ పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత ఇవ్వక పోవటం పైన ఆయన మద్దతు దారులు ఆందోళన చేస్తున్నారు. వర్మకు ఇచ్చిన ఎమ్మెల్సీ సీటు హామీ సైతం అమలు కాలేదు. ఈ సమయంలోనే వర్మకు కొత్త ఆఫర్ సంచలనంగా మారుతోంది. దీని పైన ఇప్పుడు వర్మ నిర్ణయం ఏంటి. పిఠాపురంలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ మొదలైంది పిఠాపురం లో తాజాగా మెగా బ్రదర్ నాగబాబు పర్యటించారు. ఎమ్మెల్సీ అయిన తరువాత తొలి సారి పిఠాపురంలో నాగబాబు పర్యటన సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. వర్మ మద్దతు దారులు నిరసనలకు దిగారు. నాగబాబు పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నాగబాబు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనటం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్సీగా ఏ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించేదీ అధికారికంగా నాగబాబు అసెంబ్లీ వర్గాలకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. దీంతో, ఏ హొదాలో నాగబాబు తాజా గా పిఠాపురంలో అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారనే ప్రశ్న వినిపిస్తోంది. ఇదే సమయంలో వర్మను కలుపుకొని వెళ్లకపోవటం మరో రచ్చగా మారింది.జనసేన ప్లీనరీ వేదికగా వర్మ పైన పరోక్షంగా నాగబాబు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఇవి వర్మ మద్దతు దారులకు నచ్చ లేదు. నాగబాబు పైన సోషల్ మీడియా వేదికగా టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక, పిఠాపురం సీటు వర్మ త్యాగం చేసిన సమయంలో ఆయనకు తొలి విడతలోనే ఎమ్మెల్సీ సీటు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి నుంచి పలువురికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వగా.. వర్మకు



మాత్రం దక్కలేదు. ఇదే సమయంలో వర్మను తిరిగి పిఠాపురం నుంచి పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజా వివాదం పైన అటు వర్మ, ఇటు జనసేన నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ సమయంలోనే వర్మ సన్నిహితుల నుంచి అనూహ్య ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్లు తెలుస్తోంది.పిఠాపురం నుంచి పవన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. భవిష్యత్ లోనూ పవన్ ఆ సీటు నుంచే కొనసాగటం ఖాయంగా కనిపిస్తోంది. పవన్ ప్రతినిధిగా ఇక నాగబాబు పిఠాపురం వ్యవహారాలను పర్యవేక్షిస్తారనేది దాదాపు స్పష్టత వచ్చింది. ఇక.. టీడీపీ కేడర్ ఉన్నా.. పవన్ కోసం పని చేయాల్సి ఉంటుందనే సంకేతాలు క్లియర్ గా ఉన్నాయి. ఈ సమయంలో వర్మ ఇక పిఠాపురం నుంచి తన రాజకీయ భవిష్యత్ కోసం కూటమిలో పోరాటం చేయలేరనే చర్చ పార్టీ నేతల్లో జరుగుతోంది. గతం లో వర్మ 2014 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్దిగా పిఠాపురం నుంచి విజయం సాధించారు. అయితే, ఇప్పుడు తిరిగి స్వతంత్ర అభ్యర్దిగా పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవని చెబుతున్నారు. ఇదే సమయంలో వర్మ వైసీపీలోకి వెళ్తారంటూ కొంత మంది సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.అయితే, వర్మ ప్రస్తుత పరిస్థితుల్లో డైలమాలో కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు జిల్లా రాజకీయా ల్లో టీడీపీలో సీనియర్ నేత యనమల మద్దతు ఉండేది. ఇప్పుడు యనమల సైతం దాదాపుగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో.. నామినేటెడ్ పదవి ఇచ్చే వరకూ వేచి చూడాలని కొందరు పార్టీ నేతలు వర్మకు సూచిస్తున్నారు. హామీ ఇచ్చినట్లుగా వర్మకు ఎమ్మెల్సీ పదవి మాత్రం దక్కటం కష్టమేననే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరో ఏడాదిలో నియోజకవర్గా ల పునర్విభజన జరగనుంది. ఆ సమయంలో ఒక నియోజకవర్గ బాధ్యతలు వర్మకు కేటాయించే లా తాజా సంకేతాలు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, కూటమి కొనసాగుతుందని పవన్ తో టీడీపీ ముఖ్య నేతలు పదే పదే చెబుతున్నారు.కొత్త నియోజకవర్గాల పైన ఇప్పటికే జిల్లాలో చర్చ మొదలైంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. కాగా, కూటమిలోని మూడు పార్టీల నేతలు ఈ నియోజక వర్గాల పెంపు స్థానాల పైన భారీ ఆశలు పెట్టుకున్నారు. పిఠాపురం వర్మకు కంచుకోటగా ఉండగా.. కొత్త స్థానంలో పరిస్థితుల పైన అంచనా వేయలేకపోతున్నారు. పవన్ గెలుపుకు సహకరించిన వర్మ కు ప్రాధాన్యత లేకుండా.. స్పష్టత ఇవ్వకుండా చేయటం ఆయన మద్దతు దారులకు రుచించటం లేదు. దీంతో, ఇప్పుడు వర్మ కొంత కాలం వేచి ఉండే ధోరణితో కొనసాగాలని భావిస్తున్నారు. జిల్లా లో రాజకీయంగా చోటు చేసుకునే మార్పులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో వర్మ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఈ సమయంలో టీడీపీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసు కుంటుందనే చర్చ ఆసక్తి కరంగా మారుతోంది. అటు వైసీపీ సైతం పిఠాపురం పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. మరి కొద్ది రోజుల్లో పిఠాపురం కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# Mumbai-Delhi Expressway Status: 12-Hour Travel, 5-State Boost



India is getting ready for a major step forward in infrastructure as the Mumbai- Delhi Expressway nears completion. This ambitious project aims to make travel between the country's capital, Delhi, and its financial hub, Mumbai, much faster and smoother. According to a report by The Times of India (TOI), the expressway will pass through key states, including Haryana, Rajasthan, Madhya Pradesh, Gujarat, and Maharashtra. It starts from Alipur village near Sohna, close to Gurugram.At present, the drive from Gurugram to Vadodara takes about 20 to 22 hours. With this new expressway and a specially designed tunnel near Kota in Rajasthan, the travel time is expected to be cut down to just 10 to 12 hours. The expressway will allow vehicles to travel at speeds of up to 120 kilometres per hour, reducing the overall journey time between Delhi and Mumbai to around 12 hours.Originally planned as an eight-lane road, the expressway has been built in a way that allows future expansion to twelve lanes if traffic increases. The project has cost more than Rs 1 lakh crore and is not just about faster journeys-it is also meant to boost the economy by improving trade and transport between the two major cities.Environmental care has also been taken during planning and construction. Special attention was given to the tunnel near Kota, which lies close to the Mukundra Tiger Reserve. Efforts were made to reduce harm to the local environment and ensure the safety of wildlife. This shows that the project is trying to balance development with conservation.The expressway is expected to bring many economic and social benefits. It will make transportation cheaper and more efficient, help in developing remote areas, and improve access to services. It may also attract businesses, promote tourism, and create new job opportunities. These changes could lead to real improvements in the quality of life for people living in the regions it crosses.By connecting several important states and cities, the expressway will also make travel more convenient. It will serve as a key route for vehicles entering from Delhi and the surrounding National Capital Region (NCR), offering a much-improved travel experience.The wildlife-friendly tunnel near the Mukundra Tiger Reserve is just one example of how the expressway has tried to meet both human and environmental needs. It reflects a new approach to infrastructure-one that supports progress without ignoring the importance of nature.In summary, the Mumbai- Delhi Expressway is a major milestone in India's journey of growth and development. With faster travel, stronger economic links, and mindful planning, it stands as a symbol of a modern, forward-looking India. As TOI rightly reports, this expressway could mark the beginning of a new chapter in the country's future.

# 26/11 Accused Tahawwur Rana Set To Face Trial In India After US Extradition; Jails In Delhi, Mumbai Prepped Up



With 26/11 mastermind Tahawwur Rana scheduled to arrive in India on Wednesday, two prisons-one in Delhi and another in Mumbai-have been discreetly instructed to make special arrangements, in accordance with recommendations from the US judiciary regarding extradited individuals, reported the Times of India.Initially, Rana is expected to be in the custody of the National Investigation Agency (NIA) for several weeks. The operation was overseen by National Security Adviser Ajit Doval, alongside officials from the Ministry of Home Affairs.Rana, a Pakistani-Canadian national and active member of Lashkar-e-Taiba (LeT), facilitated the acquisition of passports for his associate, Pakistani-American David Coleman Headley (also known as Dawood Gilani), enabling him to travel to India and identify targets for the terrorist attack being orchestrated by Lashkar in coordination with the Inter-Services Intelligence (ISI), Pakistan's intelligence agency.Rana reportedly expressed satisfaction over the deaths in Mumbai on 26 November 2008, and claimed that the terrorists responsible deserved Pakistan's highest military honours posthumously.To date, only Ajmal Kasab-the sole LeT terrorist captured alive during the 26/11 attacks-has been prosecuted.In February, US President Donald Trump confirmed Rana's extradition to India, stating he was pleased to announce that Rana would be "returning to India to face justice".The extradition marks the outcome of consistent efforts by the Modi government since 2019. In December of that year, India submitted a formal diplomatic request to the United States for Rana's extradition.Subsequently, on 10 June 2020, India filed a legal request seeking his provisional arrest as a precursor to the extradition process.According to documents submitted in a US court by both nations, Rana was a close associate of ISI officer Major Iqbal, the alleged mastermind behind the Mumbai attacks. Together, Rana and Headley laid the foundation for the deadly assaults.Investigators claim Rana personally travelled to Mumbai via Dubai in advance of the attacks to ensure logistical details were in place.A police report states: "He checked into the Renaissance Hotel in Powai during his visit to India between 11 and 21 November 2008. The attacks occurred five days after his departure."A document from the US Department of Justice details how Rana and Headley were arrested by the FBI in 2009 while conspiring to attack a Danish newspaper and providing material support to Lashkar from 2005 to 2009.In testimony provided in a US court, Headley recounted that in early summer 2006, he and two Lashkar operatives discussed setting up an immigration office in Mumbai as a front for his reconnaissance activities. He later travelled to Chicago to inform Rana, his long-time friend since their school days in Pakistan, of his mission to scout targets in India.Their collaboration was such that, by late summer 2009, they agreed that funds previously given to Rana could be redirected to support Headley's operations in Denmark. Evidence revealed that Rana impersonated Headley in an email to the Danish newspaper.In the case of the Mumbai attacks, Headley obtained Rana's approval to open a branch of First World Immigration Services-Rana's company based in Chicago and other locations-in Mumbai, using it as a cover for his surveillance. Between 2007 and 2008, Headley visited India five times, conducting reconnaissance under a five-year visa which Rana had helped him secure.According to the justice department, "Rana instructed a First World associate to prepare documents supporting Headley's cover story and guided him on how to obtain a visa for travel to India."Mumbai Police also unearthed email correspondence between Headley and Rana, which included discussions about Major Iqbal.

# RBI Lowers Repo Rate To 6%, Second Consecutive Cut To Spur Demand



The Reserve Bank of India (RBI) on Wednesday lowered the key lending rate, or repo rate, by 25 basis points, bringing it down to 6%.The announcement came following the conclusion of the central bank's Monetary Policy Committee (MPC) meeting, led by Governor Sanjay Malhotra, which spanned three days beginning 7 April."After a comprehensive evaluation of the evolving macroeconomic and financial conditions and outlook, the MPC unanimously voted to reduce the policy repo rate by 25 basis points to 6% with immediate effect," stated Sanjay Malhotra.This marks the second consecutive rate cut, following a similar reduction in February. It also represents Governor Malhotra's second major public address since assuming the role in December 2024.The rate reduction comes at a time when inflation has fallen below 4%, amid increasing concerns about a slowdown in economic growth. The central bank's move aims to stimulate demand and encourage investment.Accordingly, the Standing Deposit Facility (SDF) rate under the Liquidity Adjustment Facility has been revised to 5.75%, while the Marginal Standing Facility (MSF) rate now stands at 6.25%.In addition, the RBI has shifted its monetary policy stance from 'neutral' to 'accommodative'."It was also resolved to shift the stance from neutral to accommodative. The bank recognises that the rapidly evolving situation necessitates ongoing monitoring and reassessment of the economic outlook," said the RBI Governor.

# Beware Indian Students: Even Top Universities In Danger?

The new president of the United States, Donald Trump has started to come down heavily on the international travel and immigration policy in the country. He is making it really hard for international students to travel to the United States freely for education and better employment opportunities.All the well there was this conception that getting enrolled in top universities would be a safe passage as entering these universities is much easier and the scrutiny will also be low.However, in a surprising and concerning move, U.S. immigration authorities have quietly begun revoking student visas from international students studying at top universities such as Harvard, Stanford, and Tufts.



These actions have impacted both current students and recent graduates, catching many off guard. Some universities only became aware of these revocations through checks of federal immigration records, as no prior warnings or explanations were given.This trend has sparked alarm among academic institutions, which rely heavily on international talent for their research and diversity. University officials and immigration experts fear this could discourage global students from pursuing higher education in the United States, affecting the country's long-standing reputation as a premier educational destination.The U.S. government, particularly under increased scrutiny measures, has been taking a more aggressive stance on visa regulations. According to Secretary of State Marco Rubio, over 300 student visas have already been revoked. While specific reasons for each revocation remain unclear, the overarching narrative suggests a tightening of national security policies and greater suspicion toward foreign students.The lack of transparency and communication surrounding these decisions has left many students and institutions in limbo, unsure of their future. The move signals a shifting attitude toward international education in the U.S. This really is a danger sign for the Indian students who had been aspiring to travel to the United States for higher studies.

# PM Modi Calls Pawan Kalyan, Enquired About Son's Health



As we had reported earlier in the day, the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan suffered a personal blow after his son sustained injuries in a fire accident that broke out in his school in Singapore.Pawan Kalyan's younger son Mark Shankar was caught in a fire accident in Singapore. A fire broke out at the school where Mark Shankar was studying. He sustained injuries to his hands and legs in the accident. He also suffered from smoke inhalation. Mark Shankar has been admitted to the hospital and is undergoing treatment.The latest news is that Prime Minister Modi called deputy chief minister, Pawan Kalyan, and enquired about the current condition of his son.Kalyan is currently on an official visit to Vizag, and he addressed the telephonic conversation with Prime Minister Modi a short while back. Apparently, Modi enquired about the current medical condition of Pawan's son and assured him all possible support. Reportedly Kalyan replied that he is doing fine and reassured the PM.It can be noted that Kalyan will be getting on his way to Singapore shortly, and even Chiranjeevi and his wife Surekha are getting on their way to the country to be with Kalyan's family.Notably the school, where Pawan's son has been studying, had sustained a fire accident, which killed one student and leaving 15 injured. Kalyan is getting on his way to Singapore shortly, and he will be arriving there, correspondingly.

**Pawan Kalyan provides latest update on Mark Shankar's health**

As we had reported earlier in the day, today, the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan sustained a personal blow as his son Shankar suffered injuries in a fire incident. Mark Shankar's school in Singapore, suffered a fire accident, and he was injured in the same.In this context, the deputy chief minister called for a press conference today. He took the occasion to brief the Media about what is happening with the current condition of his son as he provided the latest update on the same.Pawan Kalyan stated that the impact of the fire accident on Mark Shankar is worse than expected as he stated that the young boy suffered a significant blow to his health.Pawan Kalyan noted that his son is currently undergoing bronchos copy in the hospital, and this is a treatment to excessive smoke that had gathered in his lungs due to the fire incident today.The deputy chief minister further added that his son might suffer from a long time complications due to this incident and added that the repercussions are far worse than what was anticipated earlier.Kalyan looked clearly concerned about the well-being of his son, and he will be leaving to Singapore in a few minutes from now after completing this Media conference.

# Driving Car Too Fast In USA? Be Ready To Lose Visa?



The Donald J Trump administration in the United States had already started with its assertive measures when it comes to revoking part-time culture amongst the Indian community. Now the government is putting more efforts to restrict the financial flow for international students, and also make their visa application process that much harder.The same can be understood if we look at the latest reports about how the local authorities are revoking visas, even based on traffic tickets. Shockingly, there are cases of visas getting revoked after people got caught speeding in their cars.The U.S. Department of Homeland Security has reportedly begun revoking student visas for international students, even for minor offences such as traffic violations.According to reports, students from top universities like Harvard, Stanford, UCLA, Michigan, and Ohio State have faced sudden visa cancellations without any prior notice. Legal experts note that this is an unusual move, as minor violations like speeding tickets have traditionally not been considered grounds for such strict action.In several cases, students were unaware that their visas had been revoked until they were stopped by immigration officers or during travel. The affected students are facing legal uncertainty and disruptions to their education.University officials and immigration attorneys are now urging students to be extremely cautious, even with seemingly small infractions, as the current immigration policies appear to be less forgiving than in the past. This change has sparked concern among the international student community across the U.S.It appears that the government of United States is on a mission to find new ways to revoke the visas for international students.

# NRIs: Received Deportation Notice? Better Leave US?

The NRI population in the United States has been rather struggling after the onset of the Donald Trump administration, as he has been making it really hard to sustain in the United States with his strong policies. The Indian population is already struggling with the lack of adequate part-time opportunities that were the lifeline source over the years.Now on top of that, the Trump administration has started to impose strong regulations with regard to the deportation activity. They have now introduced a new regulation that would further amplify the scrutiny and financial distress that would be awarded by this deportation activity.In order to amplify the deportation that is happening in the United States, the local authorities have reportedly introduced a new regulation.In case any illegal immigrant does not apply for self decoration and falls in the notice of the Authorities, then they are in big trouble. After the deportation notice is served, every single day that the subject spends in the United States will bring them a fine of Nine $998 per day. This regulation will come to effect very soon, and the same was communicated through the Homeland security departm ent.Once this regulation comes to effect, then every departed individual will have to pay a large amount of fine to the United States government for every single day that they spend in the country with the deportation notice in hand.Back in the day, people were a bit lenient towards this deportation drive as they felt they will have enough time, even after the deportation notice. But with this



new financial regulation that is in place every single day that we spend in United States, after the deportation notice is going to be living hell.Apparently, this fine will roughly convert to ?85,000 per day after receiving the deportation notice. This is a huge amount of fine for the already struggling Indian population in the United States and also the general International population.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# ఫస్ట్ 5 మ్యాచెస్ రిజల్ట్స్ - సీఎస్కేకు చెత్త సీజన్ అదే!!



ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను నిరాశ పరుస్తూనే ఉంది. తాజాగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచులోనూ ఓడి.. ఈ సీజన్‌లో వరుసగా నాలుగో ఓటమిని మూటగట్టుకుంది. ఆడిన ఐదు మ్యాచులో నాలుగింటిలో ఓడి, కేవలం 2 పాయింట్లతో పాయింట్స్ పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. ఈ ప్రదర్శనతో సీఎస్కేకు ఏమైందంటూ అభిమానులంతా ఆందోళన చెందుతున్నారు. అసలు సీఎస్కే ప్లేఆఫ్స్ రేసుకు వెళ్తుందా అని తెగ టెన్షన్ పడుతున్నారు. ఈ నేపథ్యంలో 2008 నుంచి ఇప్పటివరకు అన్నీ సీజన్లలో తొలి ఐదు మ్యాచులో సీఎస్కే ప్రదర్శన ఎలా ఉంది?, ఎన్ని మ్యాచులు గెలిచింది?, ఎన్ని ఓడింది? తెలుసుకుందాం..

2008 ప్రారంభ ఎడిషన్ లో సీఎస్కే తన తొలి ఐదు మ్యాచుల్లో వరుసగా నాలుగు గెలిచింది. కానీ ఐదో మ్యాచులో ఓడింది.

2009లో మొదటి ఐదు మ్యాచుల్లో మూడింటిలో ఓడింది. ఒక్క దాంట్లో మాత్రమే గెలిచింది. మరొకటి వర్షం వల్ల ఫలితం తేలలేదు. అప్పుడు కేవలం మూడు పాయింట్లు మాత్రమే సాధించింది.

2010లో సీఎస్కే టైటిల్ గెలుచుకుంది. ఆ సీజన్ లో తొలి ఐదు మ్యాచుల్లో రెండు గెలవగా, మూడింటిలో ఓడింది.

2011లోనూ చెన్నై జట్టు టైటిల్ విజయం సాధించింది. అప్పుడు కూడా మొదటి ఐదు మ్యాచుల్లో రెండు గెలిచింది, మూడింటిలో ఓడింది.

2012లో కూడా మొదటి ఐదు మ్యాచుల్లో రెండు విజయాలు, మూడు ఓటములను నమోదు చేసింది.

2013లో మూడు గెలిచి, రెండింటిలో ఓడింది.

2014లో ఏకంగా నాలుగు గెలిచి, ఒక్క మ్యాచులోనే పరాజయాన్ని అందుకుంది.

2015లోనూ మళ్లీ నాలుగింటిలో విజయం సాధించిది, ఒక్క మ్యాచులోనే ఓడింది.

రెండేళ్ల పాటు నిషేధానికి గురై తిరిగొచ్చిన సీఎస్కే.. 2018లో టైటిల్ ముద్దాడింది. అప్పుడు మొదటి ఐదు మ్యాచుల్లో నాలుగు గెలిచి, ఒక్క దాంట్లో నిరాశపరిచింది.

2019లో నాలుగు గెలిచి, ఒక్క ఆటలో ఓడింది.

2020 సీఎస్కేకు చెత్త సీజన్. అప్పుడు మొదటి ఐదు మ్యాచుల్లో రెండు గెలిచి, మూడింటిలో ఓడింది.

2021లో సీఎస్కే నాలుగు విజయాలు సాధించి, ఒక్క దాంట్లో మాత్రం ఓడిపోయింది. ఈ సీజన్ లో ట్రోఫీని ముద్దాడింది.

2022 సీఎస్కేకు బ్యాడ్ సీజన్. కానీ అప్పుడు కూడా మొదట నాలుగింటిలో జోష్ చూపింది, ఒకటి మాత్రం నిరాశపరిచింది.

2023లో టైటిల్ గెలుచుకున్న చెన్నై జట్టు.. మూడు గెలిచి, రెండింటిలో ఓడింది.

2024లో తొలి ఐదు మ్యాచుల్లో మూడు విజయాలు,రెండు ఓటములను అందుకుంది.

# శ్రేయస్ అలా చెప్పడం వల్లే...! : ప్రియాంశ్ ఆర్య

ప్రియాంశ్ ఆర్య.. ఇప్పుడీ పేరు మార్మోగిపోతోంది. ఐపీఎల్ అభిమానులు అంత ఈజీగా ఇతడిని మరిచిపోలేరేమో. ఇప్పటివరకు కెరీర్ లో కేవలం నాలుగు మ్యాచులు ఆడిన అతడు.. విధ్వంసం సృష్టిస్తున్నాడు. మొదటగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లోనే 22 బంతుల్లో 47 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అతడు... తన తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో 8, 0 పరుగులతో కాస్త నిరాశపరిచాడు. కానీ మళ్లీ తాజాగా సీఎస్కేతో జరిగిన మ్యాచులో వీరంగం సృష్టించాడు ఈ ఢిల్లీ కుర్రాడు. 42 బంతుల్లోనే 7 ఫోర్లు, 9 సిక్సుల సాయంతో 245.24 స్ట్రైక్ రేటుతో 103 పరుగులు చేశాడు.ఈ మ్యాచులో మొదట టాస్ నెగ్గి బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కింగ్స్... రెండో ఓవర్లోనే ప్రభ్‌సిమ్రన్ (0) వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత శ్రేయస్ (9), స్టొయినిస్ (4), నెహాల్ వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) అందరూ వరుసగా పెవిలియన్ చేరారు. అయినా కూడా పంజాబ్ జట్టు 219 పరుగులు చేయడానికి ప్రధాన కారణం.. ప్రియాంశ్ ఆర్య బ్యాటింగే. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. అతడు మాత్రం అదిరే ప్రదర్శన చేశాడు. పవర్ ప్లేలో, కేవలం 19 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే 39 బంతుల్లోనే శతకం కూడా బాదేసి ఔరా అనిపించాడు. చివరికి నూర్ అహ్మద్ బౌలింగ్ లో విజయ్ శంకర్ చేతికి చిక్కి ఔటయ్యాడు.మ్యాచ్ అనంతరం తన ప్రదర్శన గురించి మాట్లాడుతూ.. "ఇది అద్భుతమైన అనుభూతి. నాకు చాలా సంతోషంగా ఉంది. అయినా, జట్టుకు ఇంకా ఎక్కువగా సహకారం ఇవ్వాలని అనిపిస్తోంది. నేను గత మ్యాచ్‌లో ఔట్ అయిన తర్వాత, ఈసారి తొలి బంతి నుండే ఆత్మవిశ్వాసంతో, దూకుడుగా ఆడమని శ్రేయస్ నాతో చెప్పాడు. నేహాల్ బ్యాటింగ్‌కు దిగాక, మనం సింగిల్స్, డబుల్స్ కోసం ఆడుదాం అని నేనంటే, అతడు నాతో.. నీకు మొదటగా మనస్సులో ఏది వస్తే, అలానే ఆడు అని చెప్పాడు. అందరూ బౌలర్లు మంచిగా రాణిస్తున్నారు. అందరూ నన్ను ఇబ్బంది పెట్టగలిగేవాళ్లే." అని ప్రియాంశ్ ఆర్య చెప్పుకొచ్చాడు.

# మేకప్ రూమ్‌లో భాగ్యం మెరుపులు అదుర్స్..!



ఏ ముహూర్తాన భాగ్య శ్రీ బోర్స్ తెలుగు ఎంట్రీ ఇచ్చిందో కానీ ఆమె వెంట దర్శక నిర్మాతలు క్యూలు కట్టేస్తున్నారు. హరీష్ శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కిన మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. ఆ సినిమా ఆడకపోయినా అమ్మడి గ్లామర్ షో వల్ల సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకుండానే అప్పటికే సెట్స్ మీదకు వెళ్లిన రెండు సినిమాల్లో ఓకే అయ్యింది అమ్మడు.ప్రస్తుతం విజయ్ దేవరకొండ కింగ్ డమ్, రామ్ సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ మరోపక్క తెలుగు, తమిళ్ లో బైలింగ్వల్ గా వస్తున్న కాంతా సినిమాలో కూడా ఛాన్స్ పట్టేసింది. ఈ మూడు సినిమాలతో ప్రస్తుతం బిజీ బిజీగా ఉంటుంది భాగ్య శ్రీ బోర్స్. ఈ 3 సినిమాలు ఈ ఇయర్ లోనే వచ్చేలా ఉండగా 2025 కచ్చితంగా అమ్మడికి స్టార్ డం వచ్చేలా ఉంది. ఐతే సినిమాలు చేస్తున్నా కూడా భాగ్య శ్రీ తన సోషల్ మీడియా అప్డేట్స్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది.అమ్మడు తన ప్రతి అప్డేట్ ని సోషల్ మీడియా లో పెడుతుంది. మిస్టర్ బచ్చన్ టైంలోనే తెలుగు ఆడియన్స్ కు కనెక్ట్ అయిన భాగ్యానికి ఫాలోవర్స్ కూడా భారీగా పెరిగారు. ఈ క్రమంలో అమ్మడు తన ప్రతి అప్డేట్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. లేటెస్ట్ గా భాగ్య శ్రీ మేకప్ రూమ్ లో తన అందాలతో అదరగొట్టేస్తుంది. బ్లాక్ డ్రెస్ లో మేకప్ రూమ్ లో మిర్రర్ ముందు లైటింగ్ లో మెరుపులా మెరిసిపోతుంది భాగ్య శ్రీ.ఫాలోవర్స్ ని ఎలా బుట్టలో వేయాలో బాగా తెలిసినట్టు ఉన్న ఈ అమ్మడు ఫోటో షూట్స్ తో రోజు రోజుకి తన ఫాలోయింగ్ పెంచుకుంటుంది. అంతేకాదు తన క్రేజీ ఫోటో షూట్స్ వల్ల అమ్మడి ఇమేజ్ కూడా డబుల్ అవుతుంది. కరెక్ట్ టైం కు టాలీవుడ్ వచ్చిన భాగ్య శ్రీకి ఇప్పటికే వరుస ఆఫర్లు వస్తుండగా ఈ ఫోటో షూట్స్ చూస్తే దర్శక నిర్మాతలు ఆమె వెంట పడక తప్పదు.మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయితేనే అమ్మడికి ఇలాంటి ఆఫర్లు అంటే.. ఇక కింగ్ డం, రామ్ సినిమాలు హిట్టైతే ఇక టాలీవుడ్ లో అమ్మడిని ఆపడం కష్టమని చెప్పొచ్చు. మరి ఆ సినిమాల వల్ల భాగ్య శ్రీకి ఎంత క్రేజ్ వస్తుందన్నది చూడాలి.



# చీకటిలో అందాల పూజ

బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈమధ్య కాలంలో టాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా కనిపించడం లేదు. తెలుగులో ఈమె చివరగా రాధేశ్యామ్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. అదే ఏడాది ఆచార్య, ఎఫ్ 3 సినిమాల్లో ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్‌లో కనిపించింది. పూజా హెగ్డే గత ఏడాదిలో ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయింది. దాదాపు రెండేళ్లు పెద్దగా ఆఫర్లు లేకుండానే కెరీర్‌ను నెట్టుకు వచ్చిన పూజా హెగ్డే చేతిలో ప్రస్తుతం అర డజను సినిమాలు ఉన్నాయి. అవన్నీ తమిళ్, హిందీ సినిమాలు కావడం విశేషం. ఈ ఏడాది ఇప్పటికే బాలీవుడ్ మూవీ 'దేవా' తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై చాలా ఆశలు పెట్టుకుని ఉంది.తమిళ్‌లో ప్రస్తుతం ఈమె చేస్తున్న సూర్య 'రెట్రో'కి మంచి బజ్ ఉంది. ఆ సినిమా తర్వాత కోలీవుడ్‌లో మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హిందీలో ఈమెకు వరుసగా ఆఫర్లు తలుపు తడుతూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం దాటినా కూడా అందం విషయంలో ఏమాత్రం తగ్గకుండా గతంతో పోల్చితే ఇంకాస్త ఎక్కువ అందంగా కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న రజనీకాంత్ 'కూలీ' సినిమాలో ఐటెం సాంగ్ చేసే అవకాశం దక్కించుకోవడంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలవడం మాత్రమే కాకుండా మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.సోషల్ మీడియాలో పూజా హెగ్డే రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తక్కువ కాకుండా దాదాపుగా 28 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పూజా హెగ్డే కలిగి ఉంది. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల్లోనూ అదే స్థాయిలో ఈ అమ్మడికి ఫాలోయింగ్ ఉంది అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలం పాటు కోలీవుడ్, బాలీవుడ్‌లో కొనసాగాలి అంటే అందాల ఫోటో షూట్స్ షేర్ చేస్తూ ఉండాలి. అందుకు తగ్గట్లుగానే పూజా హెగ్డే రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ డార్క్ షేర్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది.చీకటిలో లైట్ వెలుతురులో పూజా హెగ్డే అందంగా కనిపిస్తోంది. కవ్వించే విధంగా చూస్తున్న పూజా హెగ్డే ఫోటోలు మరోసారి వైరల్ అవుతున్నాయి. ఎంత అందంగా ఉన్న ఫోటోల్లో క్రియేటివిటీ ఉండాలి అంటారు. పూజా హెగ్డే ఫోటోల్లో ఎక్కువ శాతం క్రియేటివిటీ కనిపిస్తుందని, ఆమె సెల్ఫీ తీసుకున్నా చాలా భిన్నంగా ఆకట్టుకునే విధంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందాల పూజా హెగ్డే మరోసారి ఆకట్టుకునే విధంగా ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో సినిమాలు చేయని ఈ అమ్మడు వచ్చే ఏడాదిలో అయినా టాలీవుడ్ సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# కీర్తి లీగ్ లోనే ఉంది.. రుక్మిణి ఛాన్స్ కొట్టేసింది..!



మహానటిగా సినీ ప్రియుల మన్ననలను పొందిన కీర్తి సురేష్ నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వచ్చింది. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్ అయినా కూడా తన దాకా వస్తే పాత్రలో పరకాయ ప్రవేశం చేసి అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే పెళ్లి తర్వాత ఎవరికైనా అవకాశాలు కాస్త సన్నగిల్లుతాయన్న పరిస్థితి ఉంటుంది. ఐతే కీర్తి సురేష్ విషయంలో కూడా అలాంటిది ఉంటుందని అనుకున్నారు. కానీ ఆమెకు వస్తున్న ఆఫర్లు చూస్తే అది నిజం కాదన్నదని అర్ధమవుతుంది.ముఖ్యంగా పెళ్లైన కీర్తి సురేష్ ఒక ఆరు నెలలుగా ఎలాంటి కొత్త సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆ టైం లో కీర్తి పని అయిపోయిందని అనుకున్నారు అందరు. కానీ వరుసగా ఆమె సైన్ చేసిన సినిమాల గురించి బయటకు వస్తున్న న్యూస్ లు చూసి అందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తెలుగులో రెండు భారీ సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. కీర్తి ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి జత కడుతున్నట్టు టాక్.విజయ్ దేవరకొండతో రవికిరణ్ కోలా డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో కీర్తి లక్కీ ఆఫర్ అందుకుంది. ఈ సినిమాలో ముందు సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ ని తీసుకోవాలని అనుకున్నారట. ఆ సినిమా కన్నడలో హిట్టైనా తెలుగులో ఆమెకు సూపర్ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. ఈ క్రమంలో రుక్మిణికి రౌడీ హీరో సినిమా ఛాన్స్ వస్తుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు రుక్మిణి కాదు ఆ అవకాశం కీర్తి సురేష్ కే ఇచ్చారని తెలుస్తుంది.ఇదే కాదు కీర్తి సురేష్ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ వచ్చింది. బలగం సినిమా చేసిన వేణు యెల్దండి నెక్స్ట్ చేయబోతున్న ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ ఆఫర్ పట్టేసిందట. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమాలతో అమ్మడు అదరగొట్టబోతుందని టాక్. ఇవే కాదు స్టార్ లీగ్ లో తాను ఉన్నానని అనేలా అమ్మడు ప్రూవ్ చేసుకుంటుంది. తమిళ్ లో మొన్నటిదాకా సినిమాలు చేసిన కీర్తి సురేష్ తెలుగులో చివరగా భోళా శంకర్ సినిమా చేసింది. దసరాలో వెన్నెల పాత్రలో ఇంప్రెస్ చేసిన కీర్తి భోళా శంకర్ తో నిరాశపరచింది. ఇక ఆ తర్వాత నెక్ట్స్ సినిమాలతో మరోసారి ఆకట్టుకోబోతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM